(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)
# ప్రజావేదిక
PRAJA VEDIKA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 187 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 15-04 - 2026 పేజీలు : 6 Digital Edition

## 850కి పెరగనున్న
# లోక్‌సభ స్థానాలు!

### పునర్విభజన బిల్లుకు రంగం సిద్ధం..



న్యూ ఢిల్లీ

లోక్‌సభ సభ్యుల సంఖ్యను 543 నుంచి 850కి పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ మేరకు నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఈ నెల 16న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది. వివిధ రాష్ట్రాల లోక్‌సభ సీట్లను 815కు, కేంద్ర పాలిత ప్రాంతాల సీట్లను 35కు పెంచబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. దీంతో మొత్తం సీట్ల సంఖ్య 543 నుంచి 850కి చేరొచ్చని సమాచారం

ఈ రెండు బిల్లుల గురించి పార్లమెంటరీ వ్యవహారాల శాఖకు, ఎంపీలకు కేంద్రం సమాచారం ఇచ్చింది. ఆ ప్రతులను వారికి పంపింది. నియోజకవర్గాల పునర్విభజన గురించి గత రెండు వారాలుగా రాజకీయ వర్గాల్లో జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. ఆ ముసాయిదా చట్ట ప్రతులను మంగళవారం తొలిసారిగా ఎంపీలకు కేంద్రం పంపింది. పార్లమెంటు గురువారం నుంచి మూడు రోజుల పాటు సమావేశమవుతుంది. ఆ సమావేశాల్లోనే ఈ రెండు బిల్లులను కేంద్రం ప్రవేశపెట్టనుంది.లోక్‌సభలో ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాత కేంద్రం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసి సీట్ల పెంపు కార్యక్రమాన్ని పూర్తి చేయనుంది.. అన్నీ అనుకున్నట్టు జరిగితే 2029 ఎన్నికల్లో 850 ఎంపీ స్థానాలకు ఎలక్షన్స్ జరుగుతాయి. కాగా, అన్ని రాష్ట్రాలకు సగటున లోక్‌సభ, అసెంబ్లీ సీట్లను 50 శాతం పెంచాలని కేంద్రం భావిస్తున్నట్టు సమాచారం. దీని వల్ల అన్ని రాష్ట్రాలకూ ఇప్పుడున్న రాజకీయ ప్రాతినిధ్యం యథాతథంగా కొనసాగే అవకాశం ఉంటుంది.



### మహిళా రిజర్వేషన్‌తో
## కొత్త యుగం ప్రారంభం

ప్రధానమంత్రి నరేంద్రమోదీ

వివరాలు 2

## డీలిమిటేషన్‌పై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

- మహిళల రిజర్వేషన్ బిల్లుకు పూర్తి మద్దతు..
- లోక్‌సభ సీట్ల పెంపునకు దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించవు..
- సీఎం రేవంత్ రెడ్డి



ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా జాతీయ స్థాయిలో విస్తృత చర్చలు జరపాలని సూచించారు. హైదరాబాద్

వివరాలు 2

### అమెరికాకు 'సిలికాన్ వ్యాలీ'...
## భారతదేశానికి 'అమరావతి క్వాంటం వ్యాలీ'

- సీఎం చంద్రబాబు
- అమరావతిలో దేశపు తొలి స్వదేశీ క్వాంటం కంప్యూటర్ల ఆవిష్కరణ
- అమెరికా సిలికాన్ వ్యాలీకి దీటుగా అమరావతిని క్వాంటం వ్యాలీగా తీర్చిదిద్దుతామన్న సీఎం
- టెక్నాలజీ వినియోగదారుల నుంచి ఉత్పత్తిదారుల స్థాయికి భారత్ ఎదుగుతోందన్న చంద్రబాబు

2






## పరువు పోగొట్టుకున్న పాకిస్థాన్..

- అమెరికా - ఇరాన్ చర్చలకు ఆతిథ్యమిచ్చిన హోటల్ బిల్లు చెల్లించని ప్రభుత్వం!
- ఏప్రిల్ 10 నుంచి 12 మధ్య చర్చలకు ఆతిథ్యమిచ్చిన పాక్
-ఇస్లామాబాద్‌లోని హోటల్ సెరెనాకు తరలి వచ్చిన అతిథులు
- ఆతిథ్యం ఇచ్చినప్పుడు రొటీన్ ఖర్చులు కూడా చెల్లించని పాకిస్థాన్

2

## తెలంగాణలో మండుతున్న ఎండలు..

- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- పలు ప్రాంతాల్లో 42 డిగ్రీలుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు
-ఉదయం 9 నుంచి భానుడి భగభగ
-గురువారం నుంచి మరింత పెరగనున్న ఎండల తీవ్రత



# డీలిమిటేషన్‌పై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

హైదరాబాద్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా జాతీయ స్థాయిలో విస్తృత చర్చలు జరపాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాల ద్వారానే నిర్ణయం తీసుకోవాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తుపై ప్రభావం చూపే అంశం కావడంతో బాధ్యతాయుతంగా ఈ లేఖ రాసినట్లు తెలిపారు. ప్రస్తుతం మహిళా రిజర్వేషన్, పునర్విభజన, లోక్‌సభ సీట్ల పెంపు అనే మూడు వేర్వేరు అంశాలను ఒకదానితో ఒకటి ముడిపెట్టి ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని, అవి పూర్తిగా వేర్వేరు విషయాలని స్పష్టం చేశారు.

**మహిళల రిజర్వేషన్ బిల్లుకు పూర్తి మద్దతు..**

మహిళల రిజర్వేషన్ బిల్లుకు భారత జాతీయ కాంగ్రెస్ పూర్తిగా మద్దతు ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లలోనే 33 శాతం మహిళల రిజర్వేషన్‌ను యథాతథంగా వెంటనే అమలు చేయాలని సూచించారు. ఆయా రాష్ట్రాల అసెంబ్లీల్లో కూడా అమలు చేయాలని కోరారు. మహిళల రాజకీయ సాధికారత కేవలం చట్టపరమైన మార్పుకాదని, అది ప్రజాస్వామ్యానికి ఒక నైతిక అవసరమని పేర్కొన్నారు. పునర్విభజనకు సంబంధించి గతంలో కూడా సీట్ల సంఖ్య పెంచకుండా కేవలం నియోజకవర్గాల సరిహద్దులను మారుస్తూ డీలిమిటేషన్ నిర్వహించారని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా దేశవ్యాప్తంగా అలాంటి ప్రక్రియను చేపట్టవచ్చని తెలిపారు. లోక్‌సభ సీట్లను 850కు పెంచే ప్రతిపాదన అసలైన వివాదాస్పద అంశమని పేర్కొన్నారు. ప్రస్తుత సీట్లను పెంచి వాటిని కేటాయించే ఆలోచనపై ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల రిజర్వేషన్‌కు పూర్తి మద్దతు ఇవ్వటంతో పాటు, సీట్ల సంఖ్య పెంపు లేకుండా డీలిమిటేషన్‌కు తాము పూర్తి మద్దతు ఇస్తామని తెలిపారు.

**లోక్‌సభ సీట్ల పెంపునకు దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించవు..**

జనాభా దామాషా ప్రకారం లోక్‌సభ సీట్ల పెంపు ప్రతిపాదనను అనేక రాష్ట్రాలు, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించవని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ రకంగా అమలు చేస్తే దేశంలో తలెత్తబోయే పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేశారు. 1970 నుంచి దేశం జనాభా నియంత్రణ విధానంపై దృష్టి పెట్టినప్పటికీ, రాష్ట్రాల వారీగా జనాభా నియంత్రణ అమలు జరిగిన తీరు భిన్నంగా ఉందని అన్నారు. జనాభాలో తేడాలతో జాతీయ ఐక్యతపై ప్రభావం పడే ప్రమాదాన్ని గుర్తించి, ఇందిరా గాంధీ, అటల్ బిహారి వాజ్‌పేయి వంటి నాయకులు ఈ అంశాన్ని ఒక్కోసారి 25 సంవత్సరాల పాటు వాయిదా వేసినట్లు తెలిపారు. ఆర్థిక సహకారం, సామాజిక, మానవ అభివృద్ధి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ఈ పద్ధతిలో సీట్ల పెంపు చేస్తే దేశ ఫెడరల్ సమతుల్యత దెబ్బతింటుందని చెప్పారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు అన్ని ప్రాంతాల సమాన ప్రాతినిధ్యం దేశానికి అత్యంత కీలకమని పేర్కొన్నారు.

**ఆ రాష్ట్రాలకు నష్టం..**

సీట్ల పెంపుతో దక్షిణ రాష్ట్రాలపై పడే ప్రభావాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విశ్లేషించలేదని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాలు దశాబ్దాలుగా జనాభా స్థిరీకరణ, ఆరోగ్యం, మానవ అభివృద్ధి రంగాల్లో కృషి చేశాయని తెలిపారు. ఇవన్నీ జాతీయ ప్రాధాన్యాలకు అనుగుణంగా చేపట్టిన చర్యలని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రతిపాదనతో ఈ రాష్ట్రాలన్నీ నిర్మాణాత్మకంగా నష్టపోతాయని, రాజకీయంగా బలహీనపడే పరిస్థితి ఏర్పడుతోందని వివరించారు. పోరాటా మోడల్ కేవలం గణాంకాల మార్పుగా కాకుండా, రాజకీయ అసమతుల్యతకు దారి తీస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రాలకు నిధుల పంపిణీలో ఇప్పటికే పక్షపాతం, వివక్ష ఉన్నట్లు తెలిపారు. బిహార్, ఉత్తర్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఎక్కువ నిధులు పొందుతుంటే, తెలంగాణకు తక్కువ నిధులు వస్తున్నాయని ఉదాహరణగా చెప్పారు. ఇది దక్షిణాది – ఉత్తరాది అసమానతలకు సంకేతమని పేర్కొన్నారు. నిధుల వివక్షకు అదనంగా ఇప్పుడు సీట్ల పెంపు కారణంగా రాజకీయంగా అన్యాయం జరుగుతుందని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా సహకరించినప్పటికీ, పార్లమెంట్‌లో వారి ప్రాధాన్యం తగ్గిపోతుందని, జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్న ఉత్తరాది – మధ్య ప్రాంత రాష్ట్రాలు లాభపడతాయని వెల్లడించారు.

**అభివృద్ధి ప్రమాణాల ఆధారంగా సీట్లను కేటాయించాలి..**

హైబ్రిడ్ మోడల్ ప్రకారం, కొత్తగా పెంచే సీట్లలో సగాన్ని ఈ పద్ధతిలో, మిగిలిన సగాన్ని రాష్ట్రాల ఆర్థిక భాగస్వామ్యం (+ూఖూ), అభివృద్ధి ప్రమాణాల ఆధారంగా కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. స్వామి వివేకానంద చెప్పినట్లుగా, మన ఆలోచనలకు తలుపులు తెరిచి కొత్త భావనలు స్వీకరిస్తే, ప్రజాస్వామ్య వ్యవస్థ, ప్రక్రియ అందరికీ న్యాయంగా, ఆమోదయోగ్యంగా ఉండే ఉత్తమ పరిష్కారాన్ని కనుగొంటుందని పేర్కొన్నారు. హైబ్రిడ్ మోడల్ ద్వారా అభివృద్ధి చెందిన రాష్ట్రాలు నష్టపోకుండా ఉండటంతో పాటు, ప్రజాస్వామ్య ప్రాతినిధ్య సూత్రం అమలవుతుందని అన్నారు. ఈ అంశంపై విస్తృత స్థాయిలో చర్చలు జరిపి, అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలతో కలిసి ఒక ఏకాభిప్రాయానికి రావాలని కోరారు. భారతదేశ బలం భిన్నత్వంలో ఏకత్వమని, ఇలాంటి కీలక నిర్ణయాలు ఆ ఏకత్వాన్ని బలోపేతం చేసేలా ఉండాలని పేర్కొన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ అందరికీ న్యాయం చేసే పరిష్కారాన్ని కనుగొంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.


# తెలంగాణలో మండుతున్న ఎండలు..

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటల నుంచే భానుడి భగభగతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్, నిర్మల్, కరీంనగర్, వనపర్తి, కొమురంభీమ్ తదితర జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో బుధవారం వడగాలులు వీచే అవకాశం ఉంది. రేపు, ఎల్లుండి ఉత్తర, దక్షిణ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఎండ తీవ్రత 41 నుంచి 44 డిగ్రీల వరకు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, రేపు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. గురువారం నుంచి ఎండల తీవ్రత మరింత ఎక్కువ కానున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

# కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ: కేటీఆర్ కీలక ప్రకటన

**ఏప్రిల్ 20న కేసీఆర్ అధ్యక్షతన జగిత్యాలలో బహిరంగ సభ నిర్వహించనున్నట్టు కేటీఆర్ వెల్లడి**
**ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించబోతున్నట్టు ప్రకటన**
**మే, జూన్ నెలల్లో ప్రత్యక్ష పోరాటాలను ప్రారంభించనున్నట్టు వెల్లడి**



**వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటించింది. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై రాబోయే పోరాటాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.**

ఏప్రిల్ 20న జగిత్యాలలో నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అధినేత కేసీఆర్ హాజరుకానున్నారని కేటీఆర్ తెలిపారు. అనంతరం ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించబోతున్నట్టు వెల్లడించారు. మే, జూన్ నెలల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలపై తొలుత దృష్టి సారించబోతున్నట్లు స్పష్టం చేశారు.

కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఏయే ప్రాంతాల్లో ఏయే హామీలు ఇచ్చారో, తిరిగి అదే ప్రాంతాల్లో సభలు పెట్టి ప్రజలకు వాస్తవాలను వివరిస్తామని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయాల కోసమే వాడుకుందని మండిపడ్డారు. అంబేద్కర్ పార్లమెంటుకు వెళ్లకుండా అడ్డుకోవడమే కాకుండా, ఆయనకు భారతరత్న ఇవ్వడంలోనూ, పార్లమెంటులో ఫొటో పెట్టడంలోనూ కాంగ్రెస్ నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించకుండా గేట్లు వేస్తే, తాము హెచ్చరించిన తర్వాతే గేట్లు తెరుచుకున్నాయని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీలు మోసపోయారని, వెయ్యికి పైగా గురుకులాల్లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఈ అరాచక పాలనపై బీఆర్ఎస్ గట్టిగా నిలదీస్తుందని అన్నారు.

# మహిళా రిజర్వేషన్‌తో కొత్త యుగం ప్రారంభం

ఢిల్లీ

భారత నారీ శక్తికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ (గ్రావీ చీుతీవఅంతీు వీశీంఱ) బహిరంగ లేఖ రాశారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ల కలను సాకారం చేశామని ప్రకటించారు. శాసనసభలు, పార్లమెంటులో మహిళల భాగస్వామ్యం దేశ భవిష్యత్తును మారుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నారీ శక్తి వందన్ అధినియం బిల్లు చట్టం మాత్రమే కాదని, దేశ నిర్మాణంలో మహిళలకు లభించిన గౌరవమని వెల్లడించారు. మహిళల అభివృద్ధి నుంచి 'మహిళల నేతృత్వంలోని అభివృద్ధి' దిశగా భారత్ అడుగులు వేస్తోందని పేర్కొన్నారు.లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. దేశం 'వికసిత్ భారత్'గా మారడంలో మహిళల పాత్ర కీలకమని అన్నారు. ఈ చారిత్రక మార్పును స్వాగతిస్తున్న భారత నారీ శక్తికి ప్రధాని హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మహిళా బిల్లు చట్టం అమలు చేసేందుకు తమ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# అమెరికాకు 'సిలికాన్ వ్యాలీ'... భారతదేశానికి 'అమరావతి క్వాంటం వ్యాలీ'

అమరావతి

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి గడ్డపై దేశ సాంకేతిక రంగ చరిత్రలో ఒక నూతన అధ్యాయం లిఖితమైంది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'అమరావతి 1ూ', 'అమరావతి 1ు' అనే రెండు క్వాంటం కంప్యూటర్ రిఫరెన్స్ వ్యవస్థలను ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం లాంఛనంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ప్రపంచ క్వాంటం దినోత్సవం, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వంటి చారిత్రక ప్రాధాన్యత ఉన్న రోజున ఈ ఘనత సాధించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ, భవిష్యత్ టెక్నాలజీలో భారతదేశాన్ని, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలబెట్టడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఎలాగో, భారతదేశానికి అమరావతి 'క్వాంటం వ్యాలీ'గా కీర్తి గడిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**దేశానికి అమరావతి క్వాంటం కానుక**

"ఈ రోజు చాలా ప్రత్యేకమైనది. ఒకవైపు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి, మరోవైపు ప్రపంచ క్వాంటం దినోత్సవం. విజ్ఞానం ద్వారా సాధికారత సాధ్యమని అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తూ, రాజ్యాంగం నుంచి క్వాంటం వరకు భారత్ ప్రగతి సాధిస్తోందనడానికి ఇదే నిదర్శనం" అని చంద్రబాబు అన్నారు. అమరావతి 1ూ ను ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో, అమరావతి 1ు ను మేధా టవర్స్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇవి కేవలం కంప్యూటర్లు కావని, క్వాంటం హార్డ్‌వేర్‌ను వాస్తవ పరిస్థితుల్లో పరీక్షించడానికి, ధ్రువీకరించడానికి వీలు కల్పించే పూర్తిస్థాయి టెస్ట్‌బెడ్‌లు అని వివరించారు.

ఇప్పటివరకు పరిమితంగా ఉన్న క్వాంటం హార్డ్‌వేర్ యాక్సెస్, ఈ సౌకర్యాలతో పరిశోధకులు, స్టార్టప్‌లకు అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు. "పార్లమెంటు అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తించి మాపై నమ్మకం ఉంచింది. ఈ రోజు, ఈ రాజధాని నుంచే దేశానికి ఈ క్వాంటం సౌకర్యాలను కానుకగా అందిస్తున్నందుకు గర్వంగా ఉంది," అని చంద్రబాబు పేర్కొన్నారు.

**సిలికాన్ వ్యాలీ నుంచి క్వాంటం వ్యాలీకి**

భవిష్యత్తు క్వాంటం కంప్యూటింగ్‌దేనని నొక్కిచెప్పిన చంద్రబాబు, ఈ సాంకేతికతను అభివృద్ధి చేసే దేశాలే ప్రపంచాన్ని శాసిస్తాయని అన్నారు. "నిన్నటి వరకు టెక్నాలజీ ఆవిష్కరణల కోసం అందరూ సిలికాన్ వ్యాలీ వైపు చూసేవారు. కానీ నేటి నుంచి, ఎవరైనా తమ ఆవిష్కరణలను ప్రారంభించాలన్నా, పరీక్షించాలన్నా అమరావతిలోని క్వాంటం వ్యాలీకి రావాలి. అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఉంటే, భారతదేశానికి అమరావతిలో క్వాంటం వ్యాలీ ఉంటుంది" అని ఆయన ఉద్ఘాటించారు. అమరావతి కేవలం ఒక నగరం కాదని, ఇంద్రుడి నివాసమైన అమరావతి పేరుతో అత్యుత్తమ భవిష్యత్ నగరంగా దీనిని నిర్మిస్తామని పునరుద్ఘాటించారు. కాలుష్యరహిత, హరిత ఇంధన ఆధారిత, అత్యుత్తమ జీవన ప్రమాణాలున్న నగరంగా అమరావతి రూపుదిద్దుకుంటుందని తెలిపారు.

# పరువు పోగొట్టుకున్న పాకిస్థాన్..

ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ మధ్య యుద్ధాన్ని ఆపడానికి మధ్యవర్తి పాత్ర పోషించిన పాకిస్థాన్ ఇప్పుడు ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఏప్రిల్ 10 నుంచి 12 వరకు ఇస్లామాబాద్‌లో జరిగిన అమెరికా–ఇరాన్ చర్చలు విఫలమైన విషయం తెలిసిందే. కానీ మధ్యవర్తిత్వం వహించిన పాకిస్థాన్ ఈ చర్చల కోసం ఏర్పాటు చేసిన హోటల్ బిల్లు కూడా కట్టలేని పరిస్థితిని ఎదుర్కొంటోంది.పశ్చిమాసియాలో యుద్ధానికి ముగింపు పలకడం ద్వారా అంతర్జాతీయస్థాయిలో ఖ్యాతి దక్కించుకోవాలని పాకిస్థాన్ ప్రభుత్వం చూసింది. అందుకే అమెరికా, ఇరాన్ చర్చలకు ఆతిథ్యం ఇచ్చింది. ఇస్లామాబాద్‌లోని హోటల్ సెరెనాలో చర్చలకు ఏర్పాట్లు చేసింది. చర్చల్లో ఫలితం రాలేదు. కానీ హోటల్ బిల్లు మాత్రం మోగిపోయింది. ఈ చర్చల కోసం రెండు దేశాలకు చెందిన ప్రముఖులు చాలామంది వచ్చారు.ఇప్పుడు ఆ హోటల్ బిల్లులను షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం చెల్లించలేదని వార్తలు వస్తున్నాయి. సమస్యను పరిష్కరించడానికి హోటల్ యజమాని రంగంలోకి దిగవలసి వచ్చింది. రెండు దేశాలకు ఆతిథ్యం ఇచ్చినప్పుడు వచ్చే రొటీన్ ఖర్చులు కూడా చెల్లించడంలో పాకిస్థాన్ విఫలమైందని మీడియాలో కథనాలు వచ్చాయి.

## అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**బోనకల్ ఏప్రిల్ 14 ప్రజావేదిక ప్రతినిధి (తెల్లబోయిన సుమన్)**

అంబేద్కర్ గారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని చిరునోముల సర్పంచ్, అనుమోలు చంద్రకళ అన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మహత్తర విలువలను అందించిన మహానుభావుడు అని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని, యువత అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సర్పంచ్ అనుమోలు చంద్రకళ చేతుల మీదగా పంపిణీ,చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిమ్మ తోట రఘు వార్డ్ నెంబర్లు మార్కెట్ డైరెక్టర్ ,అనుమోలు వెంకటేష్. గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు.




### -సీఐ రవీందర్.

**బయ్యారం,ప్రభాతవార్త,ఏప్రిల్ 14.**

బయ్యారం మండలంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్ శాఖ అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా ప్రమాదకరమైన మలుపులు, బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక సూచిక బోర్డులను జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు సీఐ రవీందర్ తెలిపారు.బయ్యారం పోలీసుల ఆధ్వర్యంలో రోడ్లకు అడ్డుగా ఉన్న చెట్ల పొదలను తొలగించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టామన్నారు.ఈ సందర్భంగా గార్ల బయ్యారం సీఐ రవీందర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతలో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం,మరణాల రేటును నియంత్రించడం లక్ష్యంగా బయ్యారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో రోడ్ల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గట్టుముసలమ్మ గుడి నుంచి పంది పడే గ్రామం వరకు రోడ్లపై అడ్డంగా ఉన్న చెట్ల పొదలను తొలగించడం ద్వారా ప్రమాదాలను తగ్గించే చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన పెంపొందించినట్లు తెలిపినారు.మండలం లోని పంచాయితీలలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్దా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రమాణం చేపించారు.

## జగ్గుతండ పంచాయతీలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.

### -సర్పంచ్ జయంతి వెంకట కృష్ణ.


**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 14.**



భారతదేశ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి సందర్భంగా జగ్గుతండా గ్రామపంచాయతీలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.జగ్గుతండ సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ,ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పంచాయతీలో ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీగా వెళుతూ జై భీమ్ అని నినాదాలతో బస్టాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బొల్లి జయంతి మాట్లాడుతూ ఒక సమాజం ఎంత పురోగతి సాధించిందనేది ఆ సమాజంలోని మహిళలు సాధించిన అభివృద్ధిని బట్టే తాను కొలుస్తానన్న అంబేద్కర్ మాటలను ప్రతి ఒక్కరూ మనసా వాచా స్మరించుకోవాలని గుర్తు చేశారు.ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించి, రాజ్యాంగ రక్షణ అందించిన మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ,బాధ్యత కలిగిన పౌరులుగా జీవించడమే మనం ఆ మహనీయునికి ఇచ్చే అసలైన నివాళి అని జయంతి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గార్ల బయ్యారం సీఐ రవీందర్, ఎస్ఐ తిరుపతి,వార్డు సభ్యులు వట్టం సావిత్రి కంద్రాతి యాకేష్,బానోత్ స్వాతి,మక్కల దుర్గారావు,అంగీరేకుల లలిత,ధర్మాసోత్ కవిత,తేజవత్ రాఘవేంద్ర,పంచాయతీ సెక్రటరీ శ్రీహరి, యువకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే.

**బయ్యారం, తెలంగాణ కానుక,ఏప్రిల్ 14.**



బయ్యారం మండలంలోని సంతులాల్ పోడు తండ గ్రామంలో ఎస్సీ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అయన విగ్రహాన్ని మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు.అనంతరం విగ్రహానికీ ప్రజాప్రతినిధులు పూలదండలు వేసి నివాళులుర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది,కేవలం జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మొదటి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు.ఏ వర్గమైనా అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఈ దేశంలో ప్రతి వారికి కావాల్సిన వ్యక్తి అంబేద్కర్ అని,ఒక వర్గం,కులానికి కాదని, అందరి కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు మని,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి,కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు.

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 14.**



భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కేవిఎస్ ఫౌండేషన్ అధ్యక్షులు అజ్మీరా కోటేశ్వరరావు, చెరుకుపల్లి నర్సయ్య అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ..అంబేద్కర్ ఆశయాలను,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు.ఈ సందర్భంగా చెరుకుపల్లి నర్సయ్య మాట్లాడుతూ అట్టడుగు వర్గంలో జన్మించి ఎన్ని అవాంతరాలు ఎదురొచ్చినా ఉన్నత చదువులు చదివిన గొప్ప వ్యక్తి ఆంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బరిగేల ఉపేందర్, మబ్బు ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## కొత్తపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.






**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 14.**

రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గంధంపల్లి సెంటర్ లో జిల్లపల్లి పుల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన వేడుకల్లో సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్,సీఐ రవీందర్ ముఖ్య అతిధులుగా పాల్గొని మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జాతికి అంబేద్కర్ చేసిన కృషిని,ఆయన అందించిన విశేష సేవలను ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ నాయక్ స్మరించుకున్నారు.అన్ని రంగాల్లో వివక్ష రహిత సామాజిక సమానత్వం కోసం,వర్ణ,కుల,మత, లింగ బేధాలు లేకుండా భారతదేశ ఔన్నత్యాన్ని నిలిపే దిశగా కృషి చేసిన మహోదార్శనికుడు అంబేద్కర్ అని ప్రవీణ్ నాయక్ కొనియాడారు.భారతదేశ సామాజిక,రాజకీయ,ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల్లో మానవీయత ఫరిడవిల్లి..భారత పౌరుడు విశ్వనరుడిగా ఎదిగేందుకు దోహదపడేలా రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ ప్రపంచ మేధావి అని గార్ల బయ్యారం సీఐ రవీందర్ కొనియాడారు.దళిత, బహుజన వర్గాల అభ్యున్నతి కోసం,అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో విప్లవాత్మక కార్యాచరణను అమలు చేస్తుందని సర్పంచ్ ప్రవీణ్ నాయక్ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాధంశెట్టి నాగేశ్వరావు, వడ్లమూడి కోటేశ్వరరావు,సర్వయ్య, బాలరాజు,రావి విరభద్రరావు, బొమ్మకంటి రాంబాబు,చల్లా సురేష్, భూక్యా శ్రీను,పెనుగొండ పుల్లయ్య,ప్రశాంత్,రఘుపతి,రంజిత్,గంధంపల్లి కొత్తపేట యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం.

### -సర్పంచ్ సరస్వతి రాందాస్ ఘన నివాళి.

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 14.**



బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని సింగారం సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సరస్వతి రాందాస్ మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు.స్వేచ్ఛ,సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం అపారమని కొనియాడారు.దేశ స్వపరిపాలనకు ఆదర్శంగా నిలిచేలా రాజ్యాంగాన్ని రూపొందించిన దూరదృష్టి గల నాయకుడని ఆమె తెలిపారు.అంబేద్కర్ ఆశయాలతో నవ సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చుంచు మమతా సాయికుమార్,వార్డు సభ్యులు చుంచు అనిల్ కుమార్,చెరుకుపల్లి మనీషా అశోక్,గుగులోత్ అనూష వెంకటేష్,సపవత్ అనిత రాందాస్,మాజీ ఎంపిటిసి చెరుకుపల్లి ఉపేంద్ర రవి,కొత్తపల్లి సీతారాములు,గంగావత్ పద్మ,చుంచు సుగుణ, గ్రామ నాయకులు చాట్ల వెంకన్న,చెరుకుపల్లి రవి, గుగులోత్ అమర్సింగ్, మహేష్,రమేష్,విజయ్ చందర్, రాములు,వీరన్న, సంతోష్,రమణయ్య, ఉపల్లయ్య,కృష్ణ,సురేష్, వంశీ,బాబురావు, సాయికిరణ్,శ్రీను, రాజు,పాస్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## తిర్లాపురం గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన గ్రామ సర్పంచ్...



-ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఆధ్వర్యంలో



చింతకాని ఏప్రిల్ 14 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు

చింతకాని మండల పరిధిలో తిర్లాపురంగ్రామంలో మంగళవారం రోజు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాతిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబుకొబ్బరికాయ కొట్టి పారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..తెలంగాణలో యాసంగి సీజన్ మొక్కజొన్న పంటకు మద్దతు ధర కల్పించేందుకు, మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వేగంగా ప్రారంభిస్తోంది. క్వింటాలుకు ?2400 మద్దతు ధరతో ఎకరానికి 26. 5 క్వింటాలతో పి ఏ సి ఎస్ కేంద్రాల ద్వారా కొనుగోళ్లు జరుగుతున్నాయి. రైతులు దళారులను ఆశ్రయించకుండా ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకుసూచించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, గోగుల నాగమణి నరసింహారావు, మడిపల్లి రామకృష్ణ, బండి సైదులు, మడిపల్లి సైదులు, కొమ్ము చందర్రావు, గోగుల నాగేశ్వరావు, గోగుల వెంకటేశ్వర్లు, మరీదు శీను, మరీదు రామ్ లక్ష్మణ్, గోగుల రాములు, గోగుల పెంటయ్య, తోటకూరి లచ్చయ్య, గోగుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో జంక్ ఫుడ్ పై అవగాహన.



చింతకాని ఏప్రిల్ 14 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు

చింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలోని గడివి అంగన్వాడి సెంటర్ లోజంక్ ఫుడ్ పై అవగాహన నిర్వహించారు.జంక్ ఫుడ్ వద్దు ఆరోగ్యం ముద్దు, చిరుధాన్యాలు తినటం పిల్లలకు ఆరోగ్యానికి మంచిది అని,జంక్ ఫుడ్ కు దూరం ఉంటూ పౌష్టికాహారం తినాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోఅంగన్వాడి టీచర్ చంద్రకళ,ఆయా నాగమణి, పిల్లల తల్లిదండ్రులు,పిల్లలు, గ్రామస్తులు తదితరులు పాలుగోన్నారు.

## తల్లాడ గ్రామ పంచాయితీ ఆధ్వర్యం లో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



### -అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సర్పంచ్ పెరిక.నాగేశ్వరరావు

తల్లాడ, ఏప్రిల్ 14, ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి.

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను తల్లాడ గ్రామ పంచాయితీ ఆధ్వర్యం లో సర్పంచ్ పెరిక. నాగేశ్వర రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించినారు. ఈ సందర్భముగా సర్పంచ్ పెరిక.నాగేశ్వర రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత దళిత బహుజనల ఆశ జ్యోతి డాక్టర్ అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు అంబేద్కర్ త్యాగాలను దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్ రాజు, ఆర్ ఐ మోహినుద్దీన్,ఈవో కృష్ణారావు, మధు కర్ రెడ్డి, చింపల రాజు, యలద్రి, ఏ డీ తదితరులు పాల్గొన్నారు

## కల్లూరు మండలం చెన్నూరు లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి మంత్రి పొంగులేటి శంకుస్థాపన





### -విద్య వైద్యా రంగాలకు ప్రభుత్వం పెద్దపీట పొంగులేటి

కల్లూరు, ఏప్రిల్ 14
ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం రెవిన్యూ శాఖ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిశంకుస్థాపననిర్వహించారు. సమ సమాజ నిర్మాణంలో భాగంగా ఖమ్మం జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూ రైన నేపథ్యంలో మంత్రి పొంగిలేటి సొంత మండలం చెన్నూరు గ్రామంలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లు కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం పొంగులేటి మాట్లాడుతూ దీని ద్వారా అన్ని వర్గాల విద్యార్థులకు ఉన్నత చదువులు చదువు కొని ఉన్నత శిఖరాల అధి రోహించడానికి ఉపయోగ పడతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్య వైద్య రంగాలకు ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి పథంలో సాగుతుందని అన్నారు. విప్లవాత్మక మార్గంలో విద్య ఒకటే ప్రతి పేద విద్యార్థిని ప్రభుత్వం చదివిస్తుందని అన్ని కులాల ఎస్సీ ఎస్టీ, బిసి ఓసి మైనారిటీ విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందనివిద్యార్థులకు న్యాన్యమైన విద్య అందిం చేందుకు ఆధునిక సౌకర్యా లతో ఈ పాఠశాలనుఅభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి శిలాఫలకాల పై పరిమితం కాకుండా వడివడిగా పనులు జరుగుతాయని అన్నారు. అభివృద్ధిని ఆనాటి ప్రభుత్వం విస్మరిస్తే ప్రజా ప్రభుత్వం రాగానే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పేదవాడి ఇల్లు మంజూరుతో పేదవాడి ఆత్మగౌరవంగా ఉండే విధంగా అర్హులకు ఇల్లు నిర్మిస్తున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వం నిరుద్యోగులకు 72 వేల ఉద్యోగాలు, 26,654 కోట్లతో రైతు రుణమాఫీ, రైతు భరోసా 12 వేల కోట్ల సన్న వడ్లకు మద్దతు ధర 500 ఇవ్వడం ద్వారా పేదలకు రైతులకు మహిళలకు అభివృద్ధికి చిహ్నంగా మారుస్తున్నాయి అని అన్నారు. ప్రజాప్రభుత్వం అభివృద్ధి విషయంలో సంక్షేమ రెండు కళ్ళతో నడుస్తుందని తెలిపారు. అనంతరం మంత్రి ని గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించి కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసిపి వసుంధర యాదవ్, తహసిల్దార్ బ్రహ్మేశ్వర రావు, కల్లూరు మున్సి పాలిటీ చైర్మన్ డి. మోహన్ నాయక్ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాస రావు, వైస్ సర్పంచ్ నల్లజాల కిషోర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు రావు, కెవిఆర్, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపాలిటీ క్రిష్ణయ్య బంజర గ్రామంలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం





### అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలి- కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్

కల్లూరు ఏప్రిల్ 14
ప్రజావేదిక న్యూస్ ప్రతినిధి


అంబేద్కర్ రాసిన రాజ్యాంగము ప్రపంచ దేశాలలో చిరస్థాయిగా నిలిచిందని కల్లూరు మున్సి పాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ అన్నారు. మంగళవారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కిష్టయ్య బంజర గ్రామంలో జంగం నరసింహా రావు ఆధ్వర్యంలో గ్రామస్తులు, దాతల సహాయ సహకారంతో నూతనంగా అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించి ఆవిష్కరణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్న గ్రామమైన ఎంతో పట్టుదలతో అంబేద్కర్ పై ఉన్న అభిమానంతో ఆయన రాసిన రాజ్యాంగం ప్రపంచ దేశాలు స్వీకరించి అన్ని దేశాలలో ప్రజలకు సమాన త్వపు హక్కులను అందించి, పుట్టిన బిడ్డ నుండి మరణించే వ్యక్తి వరకు అనేక విధాలుగా అన్ని కులాలకు సమాంత రంగా హక్కులను కల్పించి ప్రతి భారతీయ పౌరుడు తమ ఓటు హక్కును ఉపయో గించుకునేలా స్వేచ్ఛ జీవిగా తమ కులాన్ని మతాన్ని సగర్వంగా చెప్పుకునేలా రాజ్యాంగంలో హక్కులను కల్పించి ప్రభుత్వ ఉద్యోగా లలో గొప్పస్థానాన్ని కల్పించిన ఏకైక మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, భూపాలపల్లి జిల్లా ఉద్యమ శాఖ అధికారి జినుగు మరియన్న, కల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు రాంబాబు ఉబ్బన, కనపర్తి శ్యామల, గుండ్ల పుల్లారావు, యాస నాగమణి శ్రీకాంత్, ఉపాధ్యాయులు దామాల ప్రసాద్, శ్రీనివాసరావు బీరవల్లి, సురేష్ ముత్తమాల, బైర్ల కాంతారావు, పెరుమాళ్ళ ముత్తయ్య, కట్ట ఆర్లప్ప, శిరసాని రాజు, వేము సాగర్, వాడపల్లి శ్రీనివాసరావు, వేము రాజు, పెరుమాళ్ళపల్లి రాంబాబు, అమర్లపూడి సతీష్, శరత్, సురేష్, జంగం యాకోబు, బాలరాజు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .

## బయ్యారం అటవీ శాఖ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి.

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 14.

బయ్యారం అటవీశాఖ కార్యాలయంలో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అటవీ శాఖ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా భారతదేశానికి జ్ఞానం, సమానత్వం, న్యాయం అనే మూడు మూల సూత్రాలను




అందించిన మహానేత అని పేర్కొన్నారు.భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, గౌరవం కల్పించే గొప్ప గ్రంథమని, అది భారతదేశాన్ని శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిందని తెలిపారు.భారత అభివృద్ధి విద్య, అవగాహన, సామాజిక న్యాయం మీద ఆధారపడి ఉంటుందని,అంబేద్కర్ ఆలోచనలు యువతకు మార్గదర్శకమని అన్నారు. సమాజంలో ఇంకా ఉన్న అసమానతలను తొలగించేందుకు యువత ముందుండాలని, జ్ఞానం ద్వారానే నిజమైన స్వేచ్ఛ సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎఫ్ బిఓలు రాంబాబు,శంకర్,బేస్ క్యాంప్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవనం ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి....





తల్లాడ, ఏప్రిల్ 14, ప్రజావేదిక న్యూస్ ప్రతినిధి.
మంగళవారం నాడు తల్లాడ మండల పరిషత్ కార్యాలయం పక్కన 17 లక్షల రూపాయలతో నిర్మించబడిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ (అంబేద్కర్ భవనం) ను ప్రారంభించిన రెవెన్యూ శాఖ మరియు గృహ నిర్మాణ శాఖ ఐ, పి ఆర్ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టరాగమయి ప్రారంభించినారు. ఈ కార్యక్రమం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పి. నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్ రాజు, గ్రామపంచాయతీ ఈవో కృష్ణారావు తదితర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## అధికార ప్రతినిధి గా నియామక పత్రం అందుకున్న బచ్చలకూరి నాగరాజు.



ఖమ్మం ఏప్రిల్ 14 ప్రజావేదిక న్యూస్ :
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో టీపీసీసీ అద్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే మలోత్ రాందాస్ నాయక్,మట్ట రాగామయి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ,మాజీ అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గార్ల చేతుల మీదుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి గా నియామక పత్రాన్ని బచ్చలికూరి నాగరాజు అందుకున్నారు....

## ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు



బోనకల్ ఏప్రిల్ 14 ప్రజావేదిక ప్రతినిధి (తెల్లబోయిన సుమన్)
బోనకల్ లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి మరియు ఉపాధ్యక్షులు జ్వాల నాయక్ రాష్ట్ర నాయకులు బిపి నాయక్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదురుగా సినిమా హాల్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కాంగ్రెస్ నాయకులు, అంబేడ్కర్ అభిమానులు, యూత్ సంఘాలు, వివిధ కుల సంఘాలు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొని నివాళులు అర్పించారు.

అంబేడ్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం ఆదర్శాలను స్థాపించిన మహానుభావుడు. ఆయన ఆదర్శాలు ఇప్పటికీ ప్రజలందరికీ మార్గదర్శకంగా ఉన్నాయని పలువురు అన్నారు.జై భీమ్!బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆదర్శాలు ఎప్పటికీ జయప్రదం కావాలి!

## బాబాసాహెబ్ ఆశయ సాధనే లక్ష్యం కావాలి : మంత్రి పొంగులేటి.

ఖమ్మం ఏప్రిల్ 14 ప్రజా వేదిక న్యూస్
కల్లూరు : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కల్లూరు మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే నేడు అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు,



రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా నేలకొండపల్లిలో అంబేద్కర్ జయంతి సందర్బంగా ఘన నివాళులు.

నేలకొండపల్లి ఏప్రిల్ 14 .ప్రజావేదిక న్యూస్,
భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జయంతి సందర్భంగా మంగళవారం నేలకొండపల్లి పొట్టి శ్రీరాములు సెంటర్ నందు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు మరియు అంబేద్కరిస్టులు పోలీస్ అధికారులు పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి,ఎస్సై పి సంతోష్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఎస్ఐ పి సంతోష్ మాట్లాడుతూ

అంబేద్కర్ ఆశయాలను,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. అనంతరం గ్రామ సర్పంచ్ శీలం



వెంకటలక్ష్మి, మాట్లాడుతూ అట్టడుగు వర్గంలో జన్మించి ఎన్ని అవాంతరాలు ఎదురొచ్చినా ఉన్నత చదువులు చదివిన గొప్ప వ్యక్తి ఆంబేద్కర్, అని అన్నారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పగర్తి సుధాకర్, జిల్లా



కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరి భద్రయ్య, సిపిఎం పార్టీ నాయకులు కె.వి.రెడ్డి,ఎటుకూరి రామారావు,ఎమ్మార్పీఎస్ నాయకులు రోశయ్య, వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు కాసాని నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ లతీఫ్, కానిస్టేబుల్స్ రాజేష్, శ్రీనివాస రావు, శ్రీను. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అపరమేధావి డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్లు బ్రెడ్ పంపిణీ.



నేలకొండపల్లి ఏప్రిల్ 14 ప్రజావేదిక న్యూస్
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి లో గల ప్రభుత్వ హాస్పిటల్ లో అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాడు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం జరిగింది. నేలకొండపల్లికి చెందిన వ్యాపారవేత్త కనమర్లపూడి రమేష్-అరుణల మనుమడు గోళ్ళ సాకేత్ పుట్టినరోజు సందర్భంగా పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అపరమేధావి గుగ్గిళ్ల దివ్యమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి రోగులను పరామర్శించారు. రోగుల ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభిమానుల సంఘ సభ్యులు మాట్లాడుతూ ఇప్పటివరకు 4 వేదికల మీద పండ్లు పంపిణీ చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సామాజిక సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, నేలకొండపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మాదాసు వెంకన్న మాదిగ, మాస్ లైన్ మండల నాయకులు పగిడికత్తుల రామదాసు, అభిమానుల సంఘం రాష్ట్ర సమన్వయకర్త కట్టెకోల వెంకటేశ్వర్లు, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు వడ్లమూడి శ్రీనివాసరావు, కుక్కల ప్రభాకర్, హీరాలాల్, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### -తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఘనంగా నివాళులు.

ప్రజావేదిక న్యూస్ ప్రతినిధి:
భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను తెలంగాణ జాగృతి కార్యాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యకమము అనంతరం రాష్ర కార్యదర్శి దూగంట్ల నరేష్, రాష్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు రాము యాదవ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి మహిళా విభాగం నాయకురాల్లతో కలసి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు, సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని



స్మరించుకుంటూ “ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి దిక్సూచి వంటి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్. కుల నిర్మూలన, సామాజిక సమానత్వం మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అనన్యం. బాబాసాహెబ్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదు, ఆయన యావత్ భారతదేశ గర్వకారణం,” సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించడమే అంబేద్కర్ ఆశయం “చదువుకో, సమీకరించు, పోరాడు” అనే నినాదంతో బలహీన వర్గాల్లో ఆయన స్ఫూర్తిని నింపారు. అంబేద్కర్ అందించిన




రాజ్యాంగ ఫలాల వల్లే నేడు మనం స్వేచ్ఛా వాయువులను పీల్చుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవితమ్మ గారి సూచనలతో తెలంగాణ జాగృతి ఎల్లప్పుడూ అంబేద్కర్ గారు సూచించిన సామాజిక న్యాయం మరియు సమానత్వ బాటలో నడుస్తుందని ఆయన స్పష్టం చేశారు. యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

**ధన్యవాదములతో:: తమ విశ్వసనీయ
కప్పాటి పాండురంగా రెడ్డి
తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు.**